
# తునేనా?



## ఐ. కవిత

"అదుగో... అల్లదిగో... మన అన్నావరమూ..." అంటూ ఎవరో పాటందుకునే సరికి... బస్సులో పాసింజర్లు అటుచూశారు బయటికి. అన్నవరం... కొండమీద... వీర వెంకట సత్యన్నారాయణమూర్తి కోవెల. ప్రశాంతతకీ ప్రసాదానికీ పేరొందిన అన్నవరం కోవెల.

త్రుళ్లి పడ్డాడు కండక్టర్... తనవెనుక నుంచి వొచ్చిన— "అన్నావరం అంటే అన్నవరమా! అన్నగారి వరమేమో ఏమిటో అనుకున్నాను". అన్నమాటలకి.

భయంగా— తలవెనక్కి తిప్పి చూశాడు.

ఆమె — సీటులో... స్థిరంగా, బుద్ధిగా... తనవేపే చూస్తూ.

అతను వొణికి పోయాడు. ఒక్కసారి— చాలా భయమేసింది.

ఇప్పుడేంచేయాలి? అన్నవరం వొచ్చేస్తూంది...

ఆలోచనలో పడ్డాడు. ఒక్క నిముషం.

లేచి— గబగబ డ్రయివర్ వద్దకు వెళ్లాడు. అతని చెవిలో ఏదో గొణిగాడు. అంతే. బస్సు ఆగింది. ఆగి— వెనక్కి తిరిగింది. తిరిగి— వేగంగా, అతి వేగంగా పరుగెత్తసాగింది.

"బస్ వెనక్కి వెళ్తూందేం మన దేశాభివృద్ధిలా?" ఎవరో అరిచారు.

"కండక్టర్! ఏమిటిది?" రంకెవేశారు మరొకరు.

"ఈ తిరోగమనమును సహింపజాల. తెలుగు బస్సు వెనుకకు వెళ్ళుట ఆరుకోట్ల ఆంధ్రులకూ... ఆంధ్రుల ఆడపడుచులకూ అనంత అవమానము".

పచ్చ చొక్కా పదము పదమూ వొత్తి పలికింది— పేంఢ్రించుకుంటూ.

కండక్టర్— జవాబు చెప్పక తప్పలేదు.

"తుని డిపోలో సంతకం చేయడం మరచిపోయి..." ఆ మరచిపోయినది తానో డ్రయివరో తేల్చకుండా గొణిగి ఊరుకున్నాడు. అతను తలతిప్పకునేంతలో— ఆమె— మళ్ళీ కంటపడనే పడింది.

ఈవిడ వల్లనే కాదూ— అన్నవరం వరకూ వొచ్చిన బస్సు మళ్ళీ వెనక్కి తిరిగి— తుని వేపు వెళ్ల వలసి వస్తూంది! ఎలా కూర్చుందో ముద్దరాలిలా! ఈ మహా తల్లి ధర్మమా అని— సర్వీసులో యింతవరకూ చేయని పొరపాటు చేయవలసి వస్తోంది. బస్సుని వెనక్కి తిప్పించవలసి వొచ్చింది.

ఎవరో ఈ మహాతల్లి? పల్లెటూరి దానిలాగాలేదు, అలా అని పట్నవాసం దానిలాగా లేదు. విశాఖపట్నంలోనే ఎక్కింది. మొగుడో మరెవరో టికెట్టు కొని యిచ్చినట్టున్నారు. వొంటరిగా ప్రయాణం చేస్తున్నట్లుంది తొలిసారి. విశాఖపట్నం వొదిలి— గాజువాక రావడమేమిటి— "తునా?" అంటూ సీటులోంచి లేచింది.

"కాదు. కూర్చో" అన్నాడు తను.

బస్సు— లంకెల పాలెంలో ఆగిందో లేదో— "తునేనా కండక్టరుగారూ?" అంటూ మళ్ళీ లేచింది.

చిరాకేసింది. కాని... ఆడకూతురూ... తెలుగు దేశ ప్రభుత్వమూ కదా అని— "కాదు". అన్నాడు వినయం అరువు తెచ్చుకుని.

అనకాపల్లిలోనూ అదే ఫార్సు. బస్సు ఆగడమే తడవు లేచి నిలబడిపోయి "కండక్టరుగారూ! తునేనా" అంటూ కంగారు పడిపోయింది.

"కాదమ్మా తుని వొస్తే నేనరుస్తాను నీకోసమైనా. మాటిమాటికి నా ప్రాణం తినెయ్యకు తునేనా తునేనా అంటూ" కోపం పట్టలేక గట్టిగా చెప్పాడు. దెబ్బకు ఆమె కూర్చుంది కిమ్మనకుండా. అసలే తనకి చిరాకెక్కువ.

తాళ్ళ పాలెం జక్షన్‌లో బస్సు ఆగలేదు. స్లో అయ్యింది. అంతే... ఆమె సీట్లోనుంచి లేచి ... తనవేపు చూసింది. అడగడానికి... తునేనా అని అడగడానికి. తను గుడ్లురిమిచూశాడు కూర్చోమన్నట్లు. కూర్చుండి పోయింది మాట్లాడకుండా.

యలమంచిలిలో బస్సాగడం తడవు— "బాబూ... కండక్టర్ బాబూ..."

వొళ్ళుమండిపోయింది తనకి— కారం రాసుకున్నట్లు గట్టిగా అరిచేశాడు" ఇదుగో... మళ్ళీ కాని తునేనా అని అడిగావో... నేనేం చేస్తానో నాకే తెలీదు. నేనసలే తిక్క మనిషిని. నీకిదే చెబుతున్నాను. తుని రాగానే నేనే నీకు బొట్టూ కాటుకా పెట్టి మరీ చెబుతాను, తుని వొచ్చింది తల్లీ అని. అర్థమయిందా? మరో మారడిగావో... నాకసలే కోపమెక్కువ. కోపమొస్తే నేను మనిషిని కాను—"

"కోపంరాక పోయినానూ—" వెనకనుంచి ఎవరో కిసుక్కున నవ్వారు. విననట్లు అవమానం దిగమింగి ఊరుకున్నాడు. ఏమైతే ఏం తనిచ్చిన కాజా ఆమె మీద బాగానే పనిచేసింది. తరవాత ఎన్నిచోట్ల బస్ ఆగినా ఆమె నోరెత్తలేదు. జాలేసింది. తునిలో— చెప్పిదింపాలనుకున్నాడు.

కాని...

ఎత్తెత్తి కాలేస్తే ఎంగిలాకులో పడ్డట్లు

అతి జాగ్రత్త అనర్థమే అన్నట్లు

తీరా— తుని వొచ్చేసరికి— ఆమె విషయమే మరచి పోయాడు, కాఫీ తొందరలో. కాఫీ తాగి... సిగరెట్ అంటించి... డిపోలో సంతకంచేసి వొచ్చే సరికి పుణ్యకాలం ఐపోయింది. ఎక్కే పాసెంజర్లు... హడావుడి టికెట్లు ఇచ్చేయడం... చిల్లర గొడవలు... ఈవిడ గారి విషయం మరచి పోయాడు.

జ్ఞాపకం వొచ్చేసరికి—

బస్సు— అదుగో యిదుగో అని అన్నవరం దగ్గరలో ఉంది.

ఆవిడ— అలాగే కూర్చుంది... తను చెబుతాడు కదా అన్నట్లు...

పొరపాటు తెలిసి వొచ్చింది.

ఆవిడనేదో నెపం మీద దింపే యొచ్చు అన్నవరంలో— కాని... ఆవిడ పదే పదే తునేనాఅని అడగడం పాసెంజర్లు విన్నారు. తునిలో దింపనందుకు తననే తప్పు పడతారు. మరో బస్సెక్కించడమూ సులభంకాదు.

తాళ్ళపాలెం జంక్షన్‌లో బస్ ఆగలేదు. స్లో అయింది. అంతే... ఆమె సీటులోంచి లేచి... తన వేపు చూసింది. అడగడానికి... తునేనా అని అడగడానికి... తను గుడ్లురిమి చూశాడు కూర్చోమన్నట్లు. కూర్చుండి పోయింది

అంధ్రుల ఆడపడుచూ తెలుగుదేశమూ.
— బస్ని వెనక్కి తీసుకెళ్ళి ఆవిడని తునిలో
ఉత్తమోత్తమమని పించింది... యితర మార్గాల
డయివర్ని బతిమాలి... బస్ని వెనక్కి
యీ ముంగి మొహంకోపం.
ఆగింది.
వొచ్చింది. దిగమ్మా తల్లీ'' చెప్పాడు కండక్టర్.
— సీటు లోంచి లేచింది. దోరు వరకూ

వేమీ లేదూ?''
. ఆ పెట్టె నాదే'' లగేజి బెర్తుమీద ట్రంకు
చూపింది.
. వేము దింపి అందిస్తాములే నువ్వు దిగు''
పెట్టెందుకూ దింపడం? వొద్దు—''
మాకు ధర్మం చేస్తావా ఏమిటి? థాంక్సు
లేదు నీ ధర్మం'' ఎగతాళిగా నవ్వాడు.
ధర్మం ఎందుకు చేస్తాము? అందులో నాలుగు
యి. రెండు కొత్తవి కూడాను. నేవిక్కడ
ఏమీ దిగిపోడంలేదు''.
దిగుతావా?'' వేళాకోళంగా చూశాడు.
ఉండండి. ఇప్పుడే వొస్తాను'' ఠీమాగా దిగి...



వెళ్ళింది.

మెంటల్ కాదుకదా అనుకున్నాడు కండక్టర్. కథ ఫాలో ఔతున్న కొందరు పాసెంజర్లకీ ఏమీ అర్ధంకావడంలేదామె సంగతి.

పది నిముషాలు... డ్రయివర్ విసుగునూ, ప్రయాణీకుల కోపతాపాలనూ భరిస్తూ గడపవలసి వొచ్చింది. కండక్టర్కి అప్పటికి— ఆమెవొచ్చి— మళ్ళీ తన సీటులో కూర్చుని—'' ఇక పోనివ్వండి'' అంది తన అభ్యంతరమేమీ లేదన్నట్లు.

కండక్టర్ కోపం తారాస్థాయి నందుకుంది ''ఏమిటి నీ సంగతి? విశాఖపట్నం వొదిలిందోలేదో, బస్సాగడం ఆలస్యం— తునేనా, తునేనా అంటూ ప్రాణం తీశావు. తీరా తునివొస్తే దిగకుండా కూర్చుంటావేం?'' అరిచాడు.


''దిగానుగా?'' ఆశ్చర్యంగా చూసింది.

''మళ్ళీ ఎక్కావుగా? అసలు... నీటిక్కెట్టేదీ?''

''ఇదుగో... కొంగు ముడివిప్పి టిక్కెట్టందించింది. చూసి— వెర్రి మొహం వేశాడు కండక్టర్.

''నువ్వెక్కడికి వెళ్ళాలి?''

''రాజమండ్రి''.



''మరి— తునేనా తునేనా అని ఎందుకు తినేశావు నా ప్రాణం— బస్ బయలు దేరినప్పటినుంచీ?'' విరుచుకు పడ్డాడు ఆగ్రహంతో.

''ఆయన... మా ఆయన... తునిలో దిగి— టిఫిను తినమన్నారు. నేను ఆకలితో బస్సెక్కాను. అందుకని తునికోసం తొందరపడ్డాను. రాజమండ్రి రాగానే మీరే చెప్పండి. దిగి పోతాను సామాను తీసుకుని''.

జరిగింది అర్ధమయిన పాసెంజర్లు— గొల్లుమన్నారు; కథ తెలిసి.

పిచ్చి కోపంతో అరిచాడు కండక్టర్ ''రైట్''.

*